నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com

సమస్యాత్మక వ్యయ ప్రాంతాలను గుర్తించాలి : కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ఎన్నికల జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో సిపి అంబర్ కిషోర్‌ఝాతో కలసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక వ్యయ ప్రాంతాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని మద్యం, గంజాయి, నార్కోటిక్స్ రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఇన్‌కంటాక్స్, కమర్షియల్ టాక్స్, నార్కోటిక్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఏడు అంశాల ప్రాతిపదికన క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలలో గుర్తించిన సమస్యాత్మక వ్యయ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ ఉంచి డబ్బు మద్యం ఇతర పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల్లో ప్రధానమైన టీంలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనది అన్నారు. ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,ఆర్డీవో కృష్ణవేణి, ఇంటెలిజెన్స్ డిఏస్పీ సత్యనారాయణ, నార్కోటిక్స్ ఎస్పీ సైదులు, ఐటి శాఖ నోడల్ అధికారి మహేందర్ బాబు, ఎక్సైజ్ కమిషనర్ నాగేందర్‌రావు, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిబిసిడివో పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



రూ.1లక్షకుపైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలి

- అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రూ.1లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలని జిల్లా ఉపఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున బ్యాంకర్లు నియామవళిని ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు రూ.1లక్ష నగదు డిపాజిట్ చేసిన, విత్ డ్రా చేసినా, అదే విధంగా నెలలో రూ.10 లక్షలు పైబడి నగదు డ్రా చేసినా, ట్రాన్స్‌ఫర్ చేసినా, అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల వివరాలను ప్రతి రోజు ఆయా బ్యాంక్ అధికారులు ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు. ఆన్‌లైన్‌లో జరిగే లావాదేవీలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. అలాగే ఓటర్లను ప్రలోబాలకు గురి చేయుటకు గాను ఒకే అక్కౌంట్‌తో వివిధ అక్కౌంట్లకు యుపిఐ ద్వారా గూగుల్ పే, ఫోన్ పే ఇతర యాప్‌ల ద్వారా డబ్బులు జమ చేసినచో వాటి వివరాలను కూడా పంపించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసినట్లయితే, జాప్యం చేయకుండా వెంటనే చెక్ బుక్ జారీ చేయాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధికారులు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని అదనపు కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా లీడ్ బాంక్ మేనేజర్ హావేలిరాజు, ఎస్బిఐ, సిబిఐ, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, లీడ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా, ఇండియన్ తదితర బ్యాంకుల చీఫ్ మేనేజర్లు, ఎంజీఎం లు, బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామారావు

నవతెలంగాణ-నల్లబెల్లి



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేయగా హనుమకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న బి.రామారావు నల్లబెల్లి మండలానికి బదిలీపై రాగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకి సిబ్బంది, పలువురు నాయకులు స్వాగతం పలికారు.

నేటికి తొలగించని అక్రమ నిర్మాణం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురం శివారులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల వద్ద అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని ఇంతవరకు తొలగించలేదు. ప్రభుత్వ భూమిలో ఓ వ్యక్తి దర్జాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టి శాశ్వతంగా ఉండేలా షెటర్ ఏర్పాటు చేసుకున్నా ఇప్పటివరకు ఆ రూమును అధికారులు తొలగించకపోవడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విషయం అధికారులకు తెలిసినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీఓ పాక శ్రీనివాసులును 'నవ తెలంగాణ' వివరణ కోరగా స్థానిక పంచాయతీ కార్యదర్శికి మెమో ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్వేత ను వివరణ కోరగా ఇప్పటికీ రెండుసార్లు నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. సదరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తి తొలగించనియెడల త్వరలోనే జిపి సిబ్బంది జోక్యం చేసుకొని తొలగించడం జరుగుతుందని తెలిపారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ ను సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, బోట్ల కనకరాజు, కోల రమేష్ తదితరులు మామునూరు లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైని కలిసిన మత్స్య సొసైటీ పాలకవర్గం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా సిహెచ్.ప్రమోద్‌కుమార్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించగా సోమవారం పెద్దకోడపాక మత్స్య సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి, వైస్ చైర్మన్ ఐరబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి మోరే నరేష్, డైరెక్టర్లు పల్లెబోయిన సురేష్, కుక్కల తిరుపతి, ఆనంద్, ఐరబోయిన తిరుపతిలు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

కరపత్రాలు, పోస్టర్లను అనుమతితో ముద్రించాలి

- హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను ప్రభుత్వ అనుమతి ఉంటేనే ముద్రించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ముద్రించిన పత్రాల వివరాల సంఖ్యతో పాటు ముద్రించిన వారి పేరు ఫోన్‌నెంబరు కరపత్రాలు పోస్టర్లపై ఉండాలన్నారు. ఏ జిల్లాలో కరపత్రాలు పోస్టర్లను ముద్రించారో ఆ జిల్లా కలెక్టర్/ ఎన్నికల అధికారికి తెలియజేయాలన్నారు. ఎన్నికల కరపత్రం , పోస్టర్ లను పక్షపాతం కలిగించడం కోసం, విమర్శలు చేయడంలాంటి ఏదైన పత్రం ముద్రించవద్దన్నారు. సెక్షన్ 127ఏ ప్రకారం కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపై ఉన్న ఆంక్షలు అతిక్రమిస్తే 6 నెలల వరకు జైలు శిక్ష లేదా రెండు వేల రూపాయల వరకు జరిమానా తో లేదా రెండింటితోను శిక్షించబడతారని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ ఏవీఎన్వి ప్రసాదరావు, ప్రింటర్లు,పబ్లిషర్లు పాల్గొన్నారు.

వెలవెలపోతున్న 'పాలేరు'.. నాలుగు జిల్లాల్లో ఆందోళన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా కూసుమంచిలోని పాలేరు రిజర్వాయర్‌లో నీరులేక వెలవెలపోతుండడంతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు, మహబూబాబాద్, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో తాగునీటికి కటకట ఏర్పడనుంది. ప్రతియేటా పాలేరు రిజర్వాయర్‌లో 1.8 టిఎంసి నీటిని ఈ నాలుగు జిల్లాల వాసులకు తాగునీటికి సరఫరా చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్‌పి) పరివాహక ప్రాంతంలో సరైన వర్షాతం లేకపోవడంతో రిజర్వాయర్‌లోని నీరు దగ్గరపడింది. మార్చి మాసంలోనే ఎండలు తీవ్రతరం కావడం పాలేరు రిజర్వాయర్‌లో నీటిమట్టం పడిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. సత్వర మే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి 1 టిఎంసి నీటిని పాలేరు రిజర్వాయర్‌కు తరలిస్తే ఈ వేసవిలో ఈ 4 జిల్లాలవాసులకు తాగునీటి ఎద్దడిని నివారించే అవకాశముంది. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులు పాలేరు రిజర్వాయర్‌కు సాగర్‌నీటిని తరలించే విషయంలో సీఎం దృష్టికి తీసుకువెళ్లి నీటిని విడుదల చేయించడానికి కృషి చేస్తున్నట్లు సమాచారం.

పాలేరు రిజర్వాయర్‌లో నీటిమట్టం గణనీయంగా తగ్గడంతో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ రిజర్వాయర్ నుండి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గం, సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట మున్సిపాలిటీలతోపాటు పలు మండలాలు, మహబూబాబాద్ జిల్లాలో గార్ల, బయ్యారం మినహా జిల్లా మొత్తం పాలేరు రిజర్వాయర్ నుండే తాగునీటిని సరఫరా చేస్తారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుండి ఈసారి పెద్దగా వరద రాకపోవడంతో పాలేరు రిజర్వాయర్‌కు దిగువకు ఎక్కువ వరదను విడుదల చేయలేదు. పర్యావసానంగా రిజర్వాయర్‌లో ఈసారి నీటి మట్టం తక్కువగానే వుంది. ఇదిలావుంటే మార్చిమాసంలోనే ఎండల తీవ్రత అధికమవడంతో నీటిమట్టం అడుగంటింది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పాలేరు రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యం 2.55 టిఎంసిలు కాగా ప్రస్తుతం 0.737 టిఎంసిల నీటిమట్టం మాత్రమే వుంది. త్వరలో ఎండలు మరింత ముదురనున్నాయి. ఏప్రిల్, మేనెలల్లో ఎండలు మరింత తీవ్రంకానున్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించిన విషయం విధితమే. ఈ క్రమంలో ప్రస్తుతం పాలేరు రిజర్వాయర్‌లో వున్న నీరు 10-12 రోజుల కంటే ఎక్కువ సరఫరా చేయడానికి సరిపోదని తెలుస్తుంది. రిజర్వాయర్‌లో నీటిమట్టం డెడ్ స్టోరేజీకి దగ్గరపడుతుండడంతో అధికారుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతుంది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, సూర్యాపేట, మహబూబాబాద్, నర్సంపేట మున్సిపాల్టీలకు పాలేరు రిజర్వాయర్ నుండే తాగునీరు సరఫరా కావాల్సి వుంది. దీంతో ఈ విషయంపై మంత్రులతోపాటు నర్సంపేట, మహ బూబాబాద్, డోర్నకల్ ఎమ్మెల్యేలు దృష్టి కేంద్రీకరించాల్సి వుంది.

- **'సాగర్' నీటికోసం ఎదురుచూపులు**

ఎన్ఎస్‌పి నుండి నీరు విడుదల చేయాల్సిందే..

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి పాలేరు రిజర్వాయర్‌కు నీటిని సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కాలువ వుంది. ఈ కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే పాలేరు రిజర్వాయర్‌కు నీరు చేరుతుంది. 1 టిఎంసి నీ టిని విడుదల చేస్తే ఈ వేసవిలో ఈ 4 జిల్లాలకు తాగునీ టిని అందించవచ్చని అధికారులు చెబుతున్నారు. ప్రతిరోజు రిజర్వాయర్ నుండి ప్రజల తాగునీటి కోసం 131 క్యూసెక్కు ల నీటిని సరఫరా చేస్తారు. ఎన్ఎస్‌పి అధికారులు ఆ ప్రాజె క్టు నుండి ఎంత నీటిని విడుదల చేసేదాన్ని బట్టి 1 టిఎంసి నీరు రిజర్వాయర్‌లోకి చేరాలంటే 5-10 రోజులు పట్టే అవకాశముంది.

ఎన్ఎస్‌పి నీరు విడుదల చేసే అవకాశముంది ..

: ఇఇ సురేష్

పాలేరు జలాశయంలో నీటిమట్టం అడుగంటడంతో ప్రజలకు తాగునీరందించడానికి ఎన్ఎస్‌పీ నుండి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలోనే నిర్ణయం తీసుకొని నీటిని విడుదల చేసే అవకాశముంది.

ప్రశాంతంగా ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు





- **ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

నవతెలంగాణ-వరంగల్

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష సరళిని ఆయన పరిశీలించి పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవిదృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్‌తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డీఈవో, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ప్రహరిగోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట డీఈఓ వాసంతి తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో మూడు సెంట ర్లలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక జె డ్పీఎస్ఎస్‌లో 146 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 150 మంది విద్యార్థులకుగాను మొత్తం హాజరు కాగా, మోడల్ స్కూల్లో 180 మందికి 179 మంది హాజరైనట్లు కస్టోడియన్ రమేష్‌బాబు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జి. వెంకన్న పరీక్షా కేంద్రాలను సందర్శించి తగిన ఏర్పాట్లు చేశారు.

నల్లబెల్లి : మండలంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 98 మంది విద్యార్థులకు 98 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. కారుణ్య జ్యోతి పాఠశాలలో 200 మంది విద్యార్థులకు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలంలోని రుద్రగూడెం ఉన్నత పాఠశాలలో 94 మంది విద్యార్థులకు 94 మంది విద్యార్థులు హాజరై మొదటి రోజు తెలుగు పరీక్షలు ప్రశాంతంగా ముగించారు. మూడు సెంటర్లలో కలిపి 392 మంది విద్యార్థులకు 392 మంది విద్యార్థులు 100శాతం హాజరైనట్లు ఎంఈఓ చదువుల సత్యనారాయణ తెలిపారు.

ఖానాపురం : మండలంలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలలో ఇటువంటి అంతర్యాలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా బుధరావుపేట మోడల్ స్కూల్, మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మొత్తం 269 విద్యార్థులకు గాను పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి రత్నమాల తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎక్కడ అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు వారు తెలిపారు.

నీటి సంపులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఖానాపురం



ప్రమాదవశాత్తు నీటిసంపులో జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన కడారి రవి (40) కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల కార్య క్రమానికి హాజరైన అనంతరం ముందుగా ఇంటికి చేరిన రవి కాలు జారి నీటిసంపులో తలకిందులుగా పడిపోవడంతో తలకు దెబ్బ తగలడంతో మృతి చెందాడు. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి బయటకు తీసే సమయానికే మృతిచెందాడు. మతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలగొండ ప్రవీణ్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాదులోని మంత్రి కొండ సురేఖ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎలగొండ ప్రవీణ్ కు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కొండ మురళి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూటి కష్టారెడ్డి, కట్కూరి రవి, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్ తోపాటు గొర్రెకుంట మాజీ సర్పంచ్ మేదరబోయిన చక్రపాణి, నమిండ్ల క్లిమెంట్, జన్ను నర్సయ్య, మనోజ్, రాజు, లెనిన్, తదితరులు ఉన్నారు.

అమల్లోకి ఎన్నికల నియమావళి

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని ఈసీ ఎన్నికల నియమావళి మండలంలో ఖచ్చితంగా అమలు చేస్తామని. తాసీల్దార్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడారు పార్లమెంట్ ఎన్నికల నియమావళి మార్చి 16 నుండి జూన్ 6 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. 85 సంవత్సరాలకు పైబడి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులు ఓటర్లు బివోలో దగ్గర బ్యాలెట్ బాక్స్ నమోదు కై చేసుకోవాలని కోరారు. మండల పరిధిలో రాజకీయ పోస్టర్లు ప్రభుత్వపరమైన ప్రకటనలు అంత తొలగించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు శాతం పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. మండలంలో 32 పోలింగ్ స్టేషన్లు, ఓటర్లు 27,523, అందులో పురుషులు 14 వేల 88, మహిళలు 13 వెల 433 ఓటర్లు గా ఉన్నారని తెలిపారు. 1000 పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లో 9 ఉన్నాయన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని మల్లికుదుర్ల గ్రామ శివారు వాగులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 2 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై డి.హరిత తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ట్రాక్టర్ యజమా నులు మల్లికుదుర్లకు చెందిన బొజ్జ రాజు, బొజ్జ సమ్మయ్యలు ఎలాంటి అనుమతులు లేకుండా వాగులో నుండి ట్రాక్టర్‌ల ద్వారా అక్రమ ఇసు క రవాణాకు పాల్పడుతుండడంతో సీజ్‌చేసినట్లు వివరించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

నల్లబ్యాడ్జీలతో మండల పరిషత్ ఉద్యోగుల నిరసన





నవతెలంగాణ-ఖానాపురం

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు ఎంపీఓపై ఎంపీపీ దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం ఎంపీడీవో భారతీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పసరగొండ రవి, పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పత్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కార్యదర్శులు అబేదా, సుప్రజ, దివ్య, హైమ, అనిత, వరుణ్, హుస్సేన్, సురేష్, యుగేందర్‌పాల్గొన్నారు.

నల్లబెల్లి : నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది కార్యాలయ ఆవరణంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం ఎంపీఓపై జరిగిన దాడికి నిరసనగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి ఎంపీఓపై దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంపీఓ కూచన ప్రకాష్, పంచాయితీ కార్యదర్శులు ధర్మేందర్, పద్మనాభ స్వామి, రజిత, శాంత, జ్యోతి, అనిత, యాదగిరి, విష్ణు, రంజిత్, శ్రీకాంత్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి : వైద్యాధికారి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



రైతులు పశువుల వ్యాధుల ను గుర్తించి జాగ్రత్తలు పాటించాలని పశు వైద్య నిపుణులు డాక్టర్ కే వెంకటనారాయణ అన్నారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్‌లో జాతీయ సేవా పథకంలో భాగంగా పశువైద్య విశ్వవిద్యాలయం మామునూర్ పశుసంవర్ధక శాఖ హనుమకొండ చే పశువైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ రైతులు ప్రతిరోజు పశువుల విధానాలను పరిశీలించాలన్నారు. పాడి పశువుల విషయంలో పాల దిగుబడి మేతమేయు విధానాన్ని పరిశీలించాలన్నారు. ఈ సంద ర్భంగా 33 పశువులకు గర్భకోశ పరీక్షలు 63 పశువులకు సాధారణ మూడు పశువులకు శాస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకష్ణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుభాష్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డైరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్‌రెడ్డి, అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : దేశవాళి పశువుల్లో కన్నా సంకరజాతి పశువుల్లో గాలికుంటు వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయని నివారణ కు తగు చర్యలు తీసుకోలవాలని మండల ప శువైద్యాధికారి శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం పశువైద్యాధికారి విలేకరులతో మాట్లాడుతూ పికోర్నా విరిడే కుటుంబానికి చెందిన అఫ్తోస్ వైరస్ వల్ల వస్తుంది. వ్యాధి సోకిన ఆవులు, గేదెలు పాలద్వారా దూడలకి వ్యాపిస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు జ్వరం 103-106 డిగ్రీల ఫారెన్‌హీట్‌కి పెరుగుతుందని,పశువుల నోటిలో, చిగుళ్ళు పై పొక్కులు ఏర్పడటం వల్ల అవి మేత, నీళ్ళు తీసుకోలేక నిరసించిపోతాయని అన్నారు. నోరు, గిట్టలు మధ్యలో బొబ్బలుఏర్పడటం, 2-3 వారాల్లో పుండ్లుగా మారుతాయన్నారు. నోటి నుంచి చొంగ కారడం, పాల ఉత్పత్తి తగ్గుతాయని, గమనించిన యజమానులు త్వరితగతిన పశువులకు చికిత్స అందించాలని కోరారు.

నామినేటెడ్ పదవులలో దళితులకు తీవ్ర అన్యాయం : ఏబీఎస్ఎఫ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 37 మందికి నామినేట్ పదవులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సోమవారం కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం తన సామజిక వర్గానికి మాత్రమే నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారని మండిపడ్డారు. సామాజిక న్యాయం చేస్తామని అధికారమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవులపై ముఖ్యమంత్రి పునరాలోచించి న్యాయం చేయాలి అని కోరారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వమైనా గుర్తించి సముచిత స్థానం కల్పించాలన్నారు. ఏ పార్టీ అయినా సరే కాకతీయ యూనివర్సిటీ ఉద్యమకారులకె వరంగల్ ఎస్సీ పార్లమెంట్ టికెట్ కేటాయించాలనీ మంద నరేష్ కోరారు.

ఈ సమావేశంలో కేయూ ఏబీఎస్ఎఫ్ అధ్యక్షులు మచ్చ పవన్‌కళ్యాణ్, పథ్వి రాజ్, వివేక్, సునీల్, వెంకటేష్ సాయి కిరణ్, శ్రీకాంత్ శేఖర్, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-నయీంనగర్

కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన ఇనుగాల వెంకట్రామిరెడ్డిని వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట నరసింహారెడ్డి, కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, నాయకులు మహమ్మద్ చోటు, రుద్వేగ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు : కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డిని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, హౌజు బుజుర్గుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు షేక్ హిమాంలు సోమవారం హైదరాబాద్‌లోని ఇనుగాల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇనగాలను కలిసినా వారిలో షేక్ ఖాసిం, దామెర రాజు, షరీఫ్, కరీం ఉన్నారు.

దామెర : పరకాల నియోజ కవర్గ ఇన్చార్జి ఇనుకాల వెంకటరా మిరెడ్డిని కుడా చైర్మన్‌గా సీఎం రేవంత్‌రెడ్డి నియమించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, మండల కన్వీనర్ పోలెపాక శ్రీని వాస్, నాయకులు బిక్షపతి, సదిరం పోశయ్య, దామర శంకర్, దుబాసి రాజేందర్, రాధాకృష్ణ, కిన్నెర కోటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కలిసిన చైర్మన్ జంగా



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జంగా రాఘవరెడ్డి సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

చైర్మన్ జంగాకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా జంగా రాఘవరెడ్డికి సోమవారం అభిమానులు గజమాలలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పూలమాలలతో శాలువాలుతో తరలివచ్చి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి జాతర కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని కోగిలవాయి గ్రామంలో హోలీ పండుగ నుండి ప్రారంభమయ్యే చెన్నకేశవ స్వామి జాతర కమిటీని గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నిక చేయడం జరిగినది. జాతర కమిటీ చైర్మన్‌గా గుండా సురేష్, వైస్‌చైర్మన్‌గా పాలకుర్తి అశోక్, చుక్క సాంబయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంగరబోయిన మౌనికకిరణ్, జంగిల్ చందర్, జంగిలి వేణు, గోల్కొండ సాంబయ్య, పైడి, సందీప్, బిక్షపతి, రఘు, బండి రాజు, కరోబార్ సురేష్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి ఇద్దరి మృతి





నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో పడి ఇద్దరు వ్యక్తులు మతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రం గయాకు చెందిన అనిల్‌కుమార్ (25), దీపక్ కుమార్ (20) అనే వ్యక్తులు ఎలుకతుర్తి శ్రీ లక్ష్మీ గణపతి గ్రానైట్ కంపెనీలో పనిచేయడానికి వారంరోజుల క్రితం వచ్చారు. 16న మధ్యాహ్నం 1 గంటకు ఎస్సారెస్పీ కాలువలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఒకరు జారి పడటంతో అతనిని కాపాడానికి మరొక వ్యక్తి వెళ్లి గల్లంతయ్యారు. రెండు రోజులుగా పోలీస్ సిబ్బంది వెతుకుతూ ఉండడంతో సోమవారం సాయంత్రం 7 గంటలకు, హసన్‌పర్తి మండలం చింతగట్టు క్యాంపు వద్ద ఒకరు, గీసుకొండ మండలంలోని గేటు వద్ద ఇంకొకరు మతదేహాలు లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన తుమ్మ రామకృష్ణారెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ భీమారం చెందిన రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు తుమ్మ రామకష్ణారెడ్డి (టిఆర్‌కే రెడ్డి) తన పదవికి రా జీనామా చేసి సోమవారం హైదరాబాద్ గాంధీభవన్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మానిశేఖర్‌రావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగళి వెంకటరామ నరసింహారెడ్డి, భీమారం డివిజన్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు ప్రారంభం



నవతెలంగాణ-హన్మకొండ

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమ య్యాయి. హన్మకొండ జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. హనుమకొండ లోని ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాల, షైన్ స్కూల్‌లలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించి అక్కడ ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 12014 గాను 12000 మంది విద్యార్థులు 99.88 శాతం హాజరయ్యారు. అలాగే ఆరుగురు ప్రైవేట్ విద్యార్థులకుగాను నలుగురు విద్యార్థులు హాజరైనట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ నిర్వహణ అధికారి డి.చలపతి రావు తెలిపారు.

ఎల్కతుర్తి : పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో, చింతలపల్లి మోడల్ స్కూల్లో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. గురుకుల పాఠశాలలో 180 మంది, మోడల్ స్కూల్లో 169 మంది విద్యార్థులు హాజరయ్యారు. వంద శాతం విద్యార్థులు పరీక్షను రాశారు. ఎస్సై గోదారి రాజకుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

దామెర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభంకాగా వందశాతం 207 విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ రమాదేవి తెలిపారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఎస్సై కొంక అశోక్ తెలిపారు. పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను పోలీసులు మూసి ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు పోలీసులు తీసుకున్నారు.

ఆత్మకూరు : మండలంలోని పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హై స్కూల్ పరీక్ష కేంద్రంలో 222 , ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 175, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాల్లో 165, మొత్తం 562 మంది విద్యార్థులు తెలుగు పెపర్ ప్రశాంతంగా పరీక్షలు రాశారు.

శాయంపేట : మండలం కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతి బాలుర గురుకుల పాఠశాల, జెడ్‌పిఎస్ఎస్ బాలికల పాఠశాలలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఎస్ఐ సిహెచ్.ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి, కేంద్రానికి 100 మీటర్ల దూరంలో తల్లిదండ్రులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఎంజేబీపీలో 120 మంది విద్యార్థులు, జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో 156 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రతి విద్యార్థిని తనిఖీచేసాకే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా సిట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ చేశారు.



మట్టి అనుమతి పేరుతో అక్రమంగా మొరం దందా






నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రభుత్వం మారినా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో మొరందందా మూడుపువ్వు లు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన కొందరు నాయకులు రైతుల పోలాలోకి నల్లమట్టి కావాలని సంబంధిత ఐబీ అధికారుల వద్ద లేటర్ నం-ఈఈ/ ఐడి నెంబర్ 1/ పర్కాల్ /డిఈఈ/ టి ఏఈఈటి/ ఎస్2/ 481/ఎంతో ఈనెల 16 నుండి 18 మార్చి వరకు 400 క్యూబిక్ మీటర్ల నల్లమట్టి కోరకు అనుమతులు తీసుకున్నారు. ఇదే అదనుగా భావించిన నాయకులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ మండలంలోని నీరుకుళ్ల గ్రామ పాయ చెరువులో మొరాన్ని ఏడు టాక్టర్లు, ఒక జేసిబికి మాత్రమే అనుమతి తీసుకోని 15 టాక్టర్లతో మొరాన్ని ట్రిప్పుకు రూ.800లకు బయట విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. మూడు రోజులుగా మొరందందా సాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఈ మొరందందాలో అధికారులకు వాటా ఉందని బాహటంగా ప్రజలు విమర్శిస్తున్నారు.

● అధికారుల అండతో కాసులపంట

మొరం అమ్ముకుంటే ఫిర్యాదు చేసుకోండి : జ్యోతి రాణి, ఐబీ అధికారి

నీరుకుళ్ల గ్రామం పాయ చెరువులో జరుగుతున్న మోరం దందాపై వివరణా కోరగా గ్రామ రైతులు పొలాల్లో నల్ల మట్టి పోసుకుంటాం అని కోరగా ఐబీ జిల్లా ఇఇ అధికారి 400 క్యూబిక్ మీటర్ల నల్ల మట్టికి మాత్రమే అనుమతి ఇచ్చాం. చెరువులో మొరం తవ్వేది నాకు తెలియదు. అలా మొరం ఎవరైనా అమ్ముకుంటే మీరు రిటర్న్ కంప్లైంట్ చేసుకోండి అని బాధ్యత రహితంగా మాట్లాడారు. ఈ దందాపై సంబంధిత జిల్లా అధికారులు విచారణ జరిపి నిబంధనలుకు విరుద్ధంగా చెరువులో మొరం తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

సీఎం అల్పాహారం పథకాన్ని కొనసాగించాలి : డీబీఎఫ్



నవతెలంగాణ-హన్మకొండ

గత ప్రభుత్వం ఎన్నికల ముందు అమలులోకి తెచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీఎం అల్పాహారం పథకాన్ని తిరిగి కొనసాగించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డీబీఎఫ్ ఆధ్వర్యంలో సీఎం అల్పాహారం పథకాన్ని కొనసాగించాలని హనుమకొండ జిల్లా డిఈవో అబ్దుల్ హైకి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికలు లేకుండా పైలట్ ప్రాజెక్టుగా మండలానికి ఒక పాఠశాల చొప్పున హడావిడిగా అల్పాహారం పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లలు ఉదయం అల్పాహారం చేయకుండా రావడం మూలంగా చాల పాఠశాల్లో ప్రార్థన సమయంలో సొమ్మసిల్లి పోతున్నారన్నారు. ఉదయం ప్రార్థన అనంతరం పేద పిల్లల ఆకలి తీర్చే రాగిజావను క్రమం తప్పకుండా వెంటనే అందించాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అందేవిధంగా చూడాలన్నారు. సీఎం అల్పాహారం పథకాన్ని తిరిగి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ పెట్టి పేద పిల్లల ఆకలి తీర్చాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలను సకాలంలో చెల్లించక పోవడంతో మహిళలు అప్పుల మీద అప్పులు చేస్తూ పిల్లలకు భోజనం అందిస్తున్నారని అన్నారు. భోజన కార్మికులకు చెల్లించాల్సిన కోడిగుడ్ల తదితర పెండింగ్ బిల్లుల వేతనాలను చెల్లించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు అయిలయ్య, సుధాకర్, ప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులల్లో ఎస్సీలకు తీవ్ర అన్యాయం : టీఎంఆర్‌పీఎస్



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ఉద్యమంలో సంకకు డప్పు కట్టుకుని ఊరూరా ప్రజలను ఆటపాటలతో చైతన్యవంతం చేసి ప్రధాన భూమిక పోషించిన మాదిగ జాతి సాధించుకున్న తెలంగాణలో ఎస్సీ డిక్లరేషన్ పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇటీవల ప్రకటించిన నామినేట్ పదవుల్లో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా అన్నారు. సోమవారం ఎంఆర్‌పిఎస్ టిఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేముందు సామాజిక న్యాయంపాటిస్తానని మాటిచ్చిన సిఎం రేవంత్ తన వర్గానికి ఎక్కువగా నామినేట్ పదవులు కేటాయించి ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ఆయన ప్రకటించిన నామినేటెడ్ 37 పదవులలో చైర్మెన్స్‌ఓసీ-17, బీసీ-13, ముస్లిం-3, ఎస్టీ-3, ఎస్సీ మాదిగ-1లకు కేటాయించారని రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ఎస్సీలకు ఒక్కటంటే ఒక్కటే నామినేట్ పదవి ఇస్తారా అని ప్రశ్నించారు. అగ్ర కులాలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఎంఆర్పీఎస్ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు మేడ స్వామి, సీలువేరు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు, పొడిశెట్టి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేష్, జిల్లా యువసేన అధ్యక్షులు గంగారపు యశ్వంత్, మండల నాయకులు గిన్నార అనిల్ కుమార్, కొడవలి తిరుపతి, జయరాజ్ దారా విజయ్ , సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవాకేంద్రం ప్రత్యేక కౌంటర్ మూసివేత

నవతెలంగాణ-శాయంపేట

పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఈనెల 16 నుండి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం ప్రత్యేక కౌంటర్‌ను మూసివేసినట్లు ఎంపీడీవో ఫణి చంద్ర సోమవారం తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులలో కరెంటు బిల్లులు, గ్యాస్ కలెక్షన్ల కు సంబంధించి తప్పుల సవరణ చేసేందుకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన ప్రత్యేక సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల షెడ్యూలు ముగిసే జూన్ 6 వరకు ప్రత్యేక సేవ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు. మండల ప్రజల నుండి ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని ఎంపిడిఓ కోరారు.

చేరాలు మృతితో గట్లకానిపర్తిలో విషాదం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి చెందిన సముద్రాల చేరాలు సోమవారం మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. చేరాలు కుమారుడు సముద్రాల వెంకటేష్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో శ్రీకాంతాచారి అడుగుజాడల్లోనే బలవన్మరణం చెందాడు. కుమారుడి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మానసికంగా కంగిపోయిన చేరాలు సోమవారం ఉదయం మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్, ఎంపిటిసి బత్తిని రజిని సత్యం, కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు బొమ్మకంటి రాజేందర్, కుమారస్వామి, చింతం రాజేందర్, అనంతుల సంతోష్, కుసుమ రాంబాబు, మురళి, కక్కేర్ల భరత్, సముద్రాల లింగమూర్తి, రమేష్, సురేందర్ పాల్గొని ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి



నవతెలంగాణ-శాయంపేట

ఆన్‌లైన్ టెలిగ్రామ్ యాప్‌లో రూ.1.60 లక్షలు పెట్టుబడి పెట్టగా, మోసం జరగడంతో పురుగుల మందుతాగి విద్యార్థి ఆవుల దిలీప్ (17) ఆత్మహత్య పాల్పడగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన ఆవుల దిలీప్ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. ఆన్‌లైన్‌లో టెలిగ్రామ్ యాప్‌కు సంబంధించిన ఫేక్ ట్రేడింగ్‌లో రూ. 1,60,000లు పెట్టగా మోసానికి గురయ్యాడు. తండ్రి శ్రీనివాస్‌కు విషయం తెలిస్తే ఏమంటాడోననే భయంతో ఈనెల 3న మధ్యాహ్నం తమ వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. దిలీప్ తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా రాజిరెడ్డి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నల్ల రాజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్రరాజేశ్వర్ రెడ్డి ఉత్తర్వులుజారీ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్రరాజేశ్వర్ రెడ్డి, హన్మకొండజిల్లా అధ్యక్షులు మదాసిప్రశాంత్, రవీందర్, రమేష్ లకు నల్ల రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్ సోమవారంతో ముగిసింది. గెలిచిన జట్లకు బీఆర్ఎస్ నియోజక వర్గ నాయ కులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి స్టేషన్‌ఘనపూర్ గెలుపొందగా, రన్నర్‌గా మల్క్యాపూర్ జట్టు నిలిచింది. గెలుపొందిన జట్లకు పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఊరడి సతీష్, బోగం రాజేందర్ బహుమతలను ప్రదానం చేశారు.కార్యక్రమంలో క్రికెట్ ఆర్గనైజర్ కలకోల్ల రాజేందర్, మేకల వినయ్, చింతల శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని అంగన్ వాడీ-1లో సోమవారం బాలింతలు, గిర్భిణులకు పోషక ఆహార పదార్థాలపై సూపర్వైజర్ సరళ అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పుట్టబోయే బిడ్డ దఢంగా ఉండేందుకు, ఎదుగుదలకు పోషక ఆహార పదార్థాలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే పోషక పదార్థాలను సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు మైముదా, సరిత, ఉప్పలక్ష్మీ, మాధవి, మంజుల పాల్గొన్నారు.



మొదటి రోజు టెన్త్ పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రంలో సోమవారం నుంచి మొదలైన పదో తరగతి పరీక్షల్లో భాగంగా మొదటి రోజు తెలుగు సబ్జెక్టు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలకు ప్రథమ భాష పరీక్షల్లో 99.84శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్షా కేంద్రాల్లో 6698 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కావాల్సి ఉండగా 6687 మంది పరీక్షలకు హాజరయ్యారని, 11మంది విద్యార్థులు గైరాజరు అయినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు విద్యార్థులు పరీక్ష రాయాల్సిన ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు వివరించారు. పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో పాటు ప్రత్యేక బందాలు సందర్శించాయన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా తాను 11పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు పేర్కొన్నారు.

పాలకుర్తి : మండలంలో మొదటి రోజు పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగినటుట విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. మండలంలోని గూడూరు ప్రమాణ ఉన్నత పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థిని, విద్యార్థులు స్టేషన్ ఘన్పూర్ మండలం ఇప్పగూడెం ఉన్నత పాఠశాలలో పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 వార్షిక ఏడాదిలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బాధ్యత తీసుకున్న పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థుల్లో ప్రస్తుతం ఉద్యోగాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడిన తీరుపట్ల ముచ్చటించారు. గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు. 37ఏండ్ల తర్వాత ఓకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యా బోధనలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన కష్ణ తల్లి రామక్క అనారోగ్యంతో మతి చెందగా సోమవారం 2001-2002 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన తోటి విద్యార్థులు ఆ కుటుంబానికి 25కేజీల బియ్యం, రూ.2వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రాజకీయ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు



రజక సంఘం సమన్వయ కమిటీ

రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా శ్వేత

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలుగా జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల శ్వేతను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ బస్వరాజు శంకర్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చందవలసిన సంక్షేమ పథకాలను పోరాడి సాధించుకుంటామని అన్నారు. సమస్యల సాధన కోసం రజకులందరిని ఐక్యం చేస్తామని తెలిపారు. నా నియామకనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు

పెయింటర్ల సంఘం

మండల అధ్యక్షుడిగా భాస్కర్

నవతెలంగాణ-పాలకుర్తి



పెయింటర్ల సంఘం మండల అధ్యక్షుడిగా పాలకుర్తి గ్రామానికి చెందిన గాజుపాక భాస్కర్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల గౌరవ అధ్యక్షులుగా రవి, మహేందర్, ప్రధాన కార్యదర్శిగా గాదెపాక సోమన్న, ప్రచార కార్యదర్శిగా పాలడుగు ప్రశాంత్, కోశాధికారిగా గ్యార సురేష్, లతో పాటు అజయ్, తూటి పరశురాములు, ఇరుగు అశోక్, మల్లేష్, కుమార్‌ను ఎన్నుకున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జనగామ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ



మధహన్న భోజన కార్మికుల 5నెలల పెండింగ్ బిల్లులు, జీతాలు విడుదల చేయాలని బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలోబీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం పాల్గొని మాట్లాడుతూ ఐదు నెలలుగా మధ్యాహ్న భోజనం వండే కార్మికులు పెండింగ్ బిల్లులు వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కార్మికులు రోజు వారీగా అప్పులు చేసి వంట చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల వాళ్ళ భోజన కార్మికుల ఇంటీ చుట్టి తిరిగి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా కార్మికుల కుటంబ్బాల్లో గొడవలు జరుగుతున్నాయని వాపోయారు. వంద రోజులైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల బిల్లులు, జీతాలు విడుదల చేయక పోవడం సిగ్గు చెటని విమర్శించ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారికి పది వేల రూపాయలు జీతం పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. మహిళా సంఘాలకు అప్ప చెప్పుతే గ్రామాల్లో మహిళలకు గొడవలు జరుగుతాని అన్నారు. భోజన కార్మికుల ఏజెన్సీలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వెంటనే భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, జీతాలు విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన, పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భోజన కార్మకుల సంఘం జిల్లా అధ్యక్షు రాలు ఎండీ ఖలీదా బేగం, కారదర్శి గుగులోతు రంగమ్మ, జిల్లా నాయ కులు రజిత, నాగమ్మ, రమాదేవి, కవిత భూలక్ష్మి, ఇందిరా, జ్యోతి, రజిత, యశోద, సోమలక్ష్మి, లావణ్య, రాజమ్మ, మమత, మంజుల, నిర్మల పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీ వాటా సాధించే వరకూ పోరాటం

ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



చట్టసభలలో బీసీలకు వాటా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణలో ఉన్న అన్ని బీసీ కుల సంఘాలతో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి పోరాటం చేస్తున్నామనిఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. సోమవారం పాలకుర్తికి చేరుకున్న పాదయాత్రకు మండలంలోని బహుజన, బీసీ సంఘాల నేతలు స్వాగతం పలికి పలికారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభకు కమ్మగాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సాయిని నరేందర్ మాట్లాడుతూ బీసీలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఆర్థిక, హార్థిక భాగస్వామ్యం అందిస్తున్నప్పటికీ పరిపాలన వ్యవస్థలో చట్టసభలలో బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో పాలకులంతా విఫలమయ్యారని విమర్శించారు.కాకా ఖలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్‌లను తుంగలో తొక్కిన పాలకులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించుకోవడంలో చిత్తశుద్ధితో పని చేశారని, తద్వారా నూటికి 65 శాతం పైగా ఉన్న బీసీలకు అపారమైన నష్టం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. బీసీ జనాభాను అన్ని పార్టీలు ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నాయి తప్ప బీసీలను రాజులుగా పాలకులుగా గుర్తించడంలో అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు అన్ని ఆచరణలో బీసీ వ్యతిరేకమైనవే అని ఆయన విమర్శించారు. చట్ట చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు పండుగ సాయన్న మొదలుకొని చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య లాంటి అనేకమంది అమరుల స్ఫూర్తితో చట్టసభల్లో వాటా సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపకులు బత్తుల సిద్దేశ్వర మాట్లాడుతూ ఇప్పటికైనా బీసీలు మేల్కొని బీసీ రాజ్యం కోసం పోరాడాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, పటేల్ వనజ, కుమార్, అరుణ, మాజీ ఎంపీటీసీలు భూమా రంగయ్య, పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, సాంబయ్య,గణేష్, వెంకన్న, సోమన్న పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎన్నికల నిర్వహణను బాధ్యతతో సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో జయ శంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల ఎన్నికల రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించగా ఘన్పూం (స్టేషన్), పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించి ఆర్వో పరిధిలో చేపడుతున్న ఎన్నికల నిర్వహణ తీరును కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో వరంగల్ -15 (ఎస్సి) పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని 099- ఘన్పూం (స్టేషన్), 100-పాలకుర్తి, అసెంబ్లీ సెగ్మెంట్‌ల ఎన్నికల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. రోజువారీ నివేదికలు తప్పని సరిగా అందిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అధికారులకు విధులు కేటాయించామని, విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించుకోవాల్సి ఉందన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసశాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణ తీరుపై, ఓటర్ల జాబితా రూపకల్పనపై సమా చారం ఇవాల్సి ఉందన్నారు. సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

'శ్రీరామనవమి'కి ఘనంగా ఏర్పాట్లు చేయాలి

వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



ఏప్రిల్ 17న జరిగే శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యామహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ ఉత్సవాలపై ఏర్పాట్లను పరిశీలించి దిశా, నిర్దేశం నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు బొమ్మలని భాస్కర్ గౌడ్, పోగు శ్రీనివాస్, నీరటి చంద్రయ్య, పాలెపు సత్తయ్య లోనే శ్రీనివాస్, లావుడియా భాస్కర్‌నాయక్, గాదేపాక భాస్కర్, హరీష్, ఐలేష్, బీసు యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలకు సాగునీరు అందించాలి

తెలంగాణ రైతు సంఘం
రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్ : సాగు నీరందక ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వం వెంటనే రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటలు నింపి సాగునీటిని అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని సూరారం, తీగారం గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు సాగు చేసిన వారిపై నీరు లేక ఎండుతుందన్నారు. నీరు పుష్కలంగా ఉందని రైతులు ఎంతో ఆశగా నాట్లు వేశారు. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు రాకపోవడంతో రైతులు ఆశలు ఆవిరయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని రిజర్వాయర్ లో ఉన్న నీళ్లను కాలువల ద్వారా చెరువులను కుంటలను నింపి రైతు పొలాలకు నీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీరటి కొమురయ్య, ఎర్ర రవి, వెన్నపూస నాంపల్లి, సముద్రాల రాజన్న, నర్సింగోజు రాజు, మాద్రాజు యాదగిరి, సముద్రాల రంజిత్, వెన్నపూస సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత స్వర్ణ ప్రాశ శిబిరం

నవతెలంగాణ-జనగామ

నేడు జనగామ పట్టణంలోని వేద ఆయుర్వేదిక్ పంచకర్మ వెల్ సేస్ హాస్పిటల్‌లో ఉచిత స్వర్ణప్రాస శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు.ఈ ఉచిత శిబిరానికి పిల్లలు 0సంవత్సరం నుండి 16 సంవత్సరాల వయస్సు గల వారికి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు ఏకశిలా బీడీ కాలేజీ ఎదురుగా జనగామ వేద ఆయుర్వేదిక్ పంచకర్మ వెల్ సేస్ హాస్పిటల్‌లో మంగళవారం ఉదయం నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

నవతెలంగాణ-కొడకండ్ల

చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. శ్రవణ్ కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. లక్ష్మక్కపెల్లి గ్రామానికి చెందిన వరికుప్పల ప్రవీణ్ (25) సోమవారం ఉదయం గ్రామంలోని సమీపంలో ఉన్న నల్లకుంట చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చెరువులో వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడి తల్లి వరికుప్పల సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సుగుణకుమారి వ్యూహం ఫలించేనా ?

పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న వైనం
కాంగ్రెస్ అధిష్టానంతో మంతనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ చెలిమెల సుగుణ కుమారి మరోసారి రాజకీయ ప్రవేశం చేయబోతున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సమయం ఆసన్నం కావడంతో ఆమె మరోసారి తన అదష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి టికెట్ కోసం సుగుణ కుమారి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో ఆమె ఒక వెలుగు వెలిగారు.రెండుసార్లు పెద్దపల్లి స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. 2004 లో ఓటమి చెందిన తరువాత ఆమె పూర్తిగా రాజకీయాల నుంచి తప్పుకున్నారు.షార్జాలో ఆమె ప్రస్తుతం వైద్యురాలిగా కొనసాగుతున్నారు. గత మూడు రోజుల నుంచి ఆమె ఢిల్లీ లో కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు జరుపు తున్నారని కాంగ్రెస్ వర్గాల సమా చారం.1998,1999 లో రెండుసార్లు సుగుణ కుమారి కాకలుదీరిన కాంగ్రెస్ నాయకుడు కాకా వెంకట స్వామి పై పెద్దపల్లి నుంచి గెలుపొందారు. 2004 లో జరిగిన ఎన్నికల్లో వెంకటస్వామి మీదనే సుగుణ కుమారి తిరిగి అదే స్థానం నుంచి ఓటమి చెందారు.అప్పటి నుంచి ఆమె రాజకీయాలకు దూరంగా ఉన్నారు.ఆశించిన విదంగా సుగుణ కుమారి వ్యూహం పలించేనా.? అనే సందేహాలు వెలువడుతున్నాయి. వైద్య వత్తిలోనే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆమె పెద్దపల్లి నుంచి పార్లమెంట్ కు పోటీచేయడానికి కాంగ్రెస్ టికెట్ కోసం విస్తతంగా ప్రయత్నాలు చేస్తున్నారు.సుగుణకుమారి స్వస్థలం మంథని నియోజకవర్గం కావడం విశేషం.ఇదిఇలా ఉండగా ఆమె మరోసారి రాజకీయ రథం నడపడానికి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఐదుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రోత్సహిస్తున్నారని సమాచారం.ఆ ఐదుగురు సంపూర్ణ మద్దతు ఇచ్చిన తరువాతనే ఆమె ఢిల్లీలో అడుగుపెట్టిందని పలువురు కాంగ్రెస్ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే సుగుణకుమారి షార్జా నుంచి నేరుగా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలతో మాత్రం మంతనాలు జరపలేదని సమాచారం. కేవలం ఆ ఐదుగురు ఎమ్మెల్యే ల సహకారంతోనే ఆమె పోటీకి సిద్ధమవుతున్నట్లుగా పలువురు కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

గడ్డం వంశీ ప్రయత్నాలు..

పెద్దపల్లి స్థానం కోసం కాకా వెంకటస్వామి మనువడు,చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీ ప్రయత్నాలు చేస్తున్నాడు. సుగుణ కుమారి వచ్చే వరకు కూడా వంశీకే టికెట్ అనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.కొడుకు టికెట్ కోసం వివేక్ తనదైన శైలిలో ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు.పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి సుగుణ కుమారి,వంశిలతో ఎవరికి అదష్టం దక్కనుందో వేచి చూడాల్సిందే.సుగుణ కుమారికి టికెట్ దక్కితే పెద్దపల్లిలో అడుగు పెడుతుంది.లేదంటే ఢిల్లీ నుంచి నేరుగా షార్జా వెళ్లాల్సిందే.

గిరిజన సహకార సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

21 నుంచి 23 వరకు నామినేషన్‌లు, ఏప్రిల్ 1న పోలింగ్

నవతెలంగాణ-నర్సంపేట

గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ పాలకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్ర సహకార ఎన్నికల అథారటీ అదనపు రిజిస్ట్రార్ జీ.శ్రీనివాసరావు సోమవారం ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేశారు. సొసైటీలో మొత్తం ఎంసీ మెంబర్లు 5 కాగా 2 స్త్రీలు, 4గురు ఓపెన్ కేటగిరి సీట్లకు ఎన్నిక నిర్వహించ నున్నారు. ఈ నెల 21 నుంచి 23 వరకు నామినేషన్‌లు స్వీకరించ నున్నట్లు తెలిపారు. 24న నామినేషన్‌లను స్క్రూటినీ, 26న నామినేషన్‌ల ఉపసంహరణ, అభ్యర్థుల పేర్లు, గుర్తుల కేటాయింపు, ఏప్రిల్ 1న పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.మూడు రోజుల వ్యవధిలో ఆఫీస్ బేరర్స్‌ల ఎన్నిక తదుపరి ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ ఏటూరు నాగారం ఐటీడీఏ



వేసవిలో గ్రామీణ ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రీ పాటి అన్నారు .సోమవారం జిల్లా కలెక్టర్ మంచినీటి సరఫ రాపై ఏటూరు నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల పాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకో వాల్సిన అవసరం ఉందని అన్నారు. తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ప్రత్యేకించి తాగునీటిని వథా చేయవద్దని తెలిపారు. ఇల్లు శుభ్రం చేసుకునెందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని, వీటికి ముడి నీటిని వాడాలని కోరారు. లీకేజీలు ఉన్న చోట వెంటనే అరికట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటితో పాటు, శానిటేషన్ పై ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలని అన్నారు. నీటి కొరతను దష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు, బోర్‌వెల్స్ ద్వారా నీటిని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, డిప్యూటీ సీఈఓ రమాదే, డీఈ నాగేశ్వర్‌రావు, తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రం, వెల్లే క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సోమవారం తహసీల్దార్‌తో కలిసి ఆర్డీఓ అలివేలు పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ చెక్పోస్టును ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడికి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనికీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కందునూరి వెంకన్న, ఎంఆర్ఐ రహిమాన్, ఎస్ఎస్‌టీ బందం సభ్యులు మునివర్ బేగ్, బి చైతన్య, చంద్రమోహన్, ఎఫ్ఎస్‌టీ బందం కె సురేష్, సత్తార్ అలీ, వీరాసింగ్ పోలీస్ సిబ్బంది అశోక్ కిరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చీన్యతండా అడవిలో పొగలు

స్పందించిన అధికారులు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని చీన్య తండా సమీపంలో ఉన్న ఫారెస్ట్ జామాయిల్ తోటలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు వేశారు. ఆ నిప్పు రాజుకొని పొగలు వస్తుంటే స్థానికులు గమనించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందిం చారు. వెంటనే అందుబాటులో ఉన్న సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో ఆ మంటలను ఆర్పించారు. సమయానికి స్పందించకుంటే జుమాయిల్ తోట దగ్ధమయ్యేదని, ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్య తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సమ్మయ్య, బీక్షం, నరేష్ పాల్గొన్నారు.



వంద శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ పి శాంతికుమార్

ఫంక్షన్ హాల్, వాటర్ ప్లాంట్ సీజ్

నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరులైన ఆస్తి పన్ను ఈ ఆర్థిక సంవత్సరానికి వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళు న్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో డప్పు చప్పుళ్లతో వినూత్నంగా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా రూ.4లక్షల60 వేల రూపాయలు బకాయి ఉన్న ఒక ఫంక్షన్ హాల్, లక్షా16వేలు బకాయి ఉన్న వాటర్ ప్లాంట్లను సీజ్ చేసినట్టు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చి రెండు, మూడు రోజులుగా సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90శాతం మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన ఆస్తి పన్నులను 90శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు. పన్నుల వసూళ్లలో ఎవరికి మినహాయింపు లేదని, ప్రతి ఒక్కరూ విధిగా పన్ను చెల్లించాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు దేవేందర్, పట్టాభి, నవీన్, ఉపేంద్ర, బిల్ కలెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



కుష్టు వ్యాధి నిర్ధారణకు ఇంటింటి సర్వే

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కుష్టు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వెలికట్టె శివారు జగ్న తండలో కుష్టు వ్యాధిపై చేపట్టిన ఇంటింటి సర్వేను వనాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ నెల 11 నుంచి కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, నుతి కష్ణ, స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని వీరారం వడ్డెర కాలనీలో ఉపాధి హామీ పథకం ద్వారా సోమవారం రూ.5లక్షల సీసీ రోడ్డు మంజూరు కాగా నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హరిసింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్సూర్, కొప్పుల గోపి, శీలం ఉప్పలి, దాసరి మునేష్, అల్లి వినోద్, బుర్ర వెంకన్న రామచంద్రు, బొల్లం కొమరయ్య, గోగుల సైదులు, బుర్ర నవీన్, అల్లి వీరభద్రం, నేతకాని కున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎడెల్లి వెంకన్న (50) అనారోగ్యంతో సోమవారం మతి చెందారు. ఆయన మతికి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎడెల్లి వెంకన్న మతి చెందడం కార్మిక సంఘానికి తీరని లోటు అని, ఆ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కోశాధికారి ఎడెల్లి శ్రీనివాస్, ఎడెల్లి పెద్ద వెంకన్న, ఎడెల్లి చిన్న వెంకన్న, జిన్న నాగయ్య, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

పేదల సమస్యలపై పోరాడటమే వైవీకి నిజమైన నివాళి

యనమాల వెంకటయ్య ద్వితీయ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ మహబూబాబాద్



పేదలు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధతం చేసినప్పుడే యనమాల వెంకటయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పేరుమాండ్ల జగన్నాథం భవనంలో జరిగిన ఆ పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై. వెంకటయ్య ద్వితీయ వర్ధంతి సభలో పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. వెంకటయ్య తన జీవితకాలమంతా పేదలు, కూలీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు, ఉద్యమాలు చేసి నిజమైన కమ్యూనిస్టుగా గుర్తింపు పొందాడని తెలిపారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పేదల మధ్యలో ఉండి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎర్రజెండా ఒక్కటే నిజమైన ప్రత్యామ్నాయం అని నమ్మిన నాయకుడు వెంకటయ్య అని ఆయన తెలిపారు. నేడు దేశంలో బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ పేదల మధ్య ఐక్యతను దెబ్బతీస్తుందని ఆయన తెలిపారు. సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య, ఆకుల రాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, కుంట ఉపేందర్, దుడ్డెల రామ్మూర్తి, పట్టణ కమిటీ నాయకులు తోట శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల నాగన్న, రావుల రాజు, బానోత్ వెంకన్న, చాగంటి భాగ్యమ్మ, వాంకుడోత్ రమాదేవి, బురుగుల లక్ష్మణ్ , మచ్చ వెంకన్న, ఎటిగడ్డతండా శాఖ కార్యదర్శి బానోత్ ప్రకాశ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించడమే యనమాల వెంకటయ్య (వైవీ)కి మనమిచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య, తొర్రూరు జెడ్పీటీసీ, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు యనమాల వెంకటయ్య 2వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గోపాలగిరి గ్రామంలో వైవీ స్తూపం వద్ద పార్టీ జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి ఆవిష్కరించారు. యనమల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అల్వాల వీరయ్య, మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, గునిగంటి మోహన్, సీపీఐ నాయకులు గణపురం లక్ష్మణ్, నెల్లికుదురు మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, కంటాయపాలెం మాజీ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్య, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య, సీఐటీయూ పెద్దవంగర కార్యదర్శి రాపోలు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి



తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నవతెలంగాణ-మరిపెడ

భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మిక హక్కులను సమగ్ర చట్టాలను రక్షించుకోవడానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. సోమవారం మరిపెడ పట్టణంలో స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వంగూరి రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 1996లో భవన నిర్మాణ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం తీసుకొచ్చిందని, దానిని అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని చూస్తుండటం ప్రజాస్వామ్య చర్య అని విమ ర్శించారు. ఇటుక, ఇసుక సిమెంటు పెయింట్ తదితర ముడి సరుకుల ధరలు నియంత్రించకుండా ప్రభుత్వాలు విపరీతంగా పెంచాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణరంగంలో యాంత్రికరణ పద్ధతులు రావడంతో కార్మికులకు పని దినాలు తగ్గిపోయి ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మిక సంఘాల ప్రతిని ధులతోనే బోర్డు కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయ కులు నందిపాటి వెంకన్న, భవన్ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, నాయకులు బండ వీర స్వామి, ముత్తయ్య, పసుపులేటి యాదగిరి, ఎల్లయ్య, భిక్షం, ఎడెల్లి శ్రీనివాస్, పోలేపాక వెంకన్న, వెంకన్న జినక సైదులు, కామిడ్ల వెంకన్న ,బెల్లం పాపయ్య బిక్కు, రాములు, వెంకన్న, ఇస్తారి పాల్గొన్నారు.


నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) మరిపెడ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు ఆధ్వర్యంలో ఈ కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా కొండ ఉప్పలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండ వీరస్వామి, ఉపాధ్యక్షులుగా బుషిపాక ముత్తయ్య, కార్యదర్శిగా పసుపులేటి యాదగిరి, సహా ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య,భిక్షం, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పోలేపాక వెంకన్న, సుంకర వెంకన్న మండల కమిటీ కార్యవర్గ సభ్యులుగా కామిడ్ల వెంకన్న, జినక సైదులు, బల్లెం పాపయ్య, బిక్కు, రాములు, వెంకన్న ఇస్తారి, మక్బూల్ ఎన్నికయ్యారు.

ఆరోగ్య కార్యక్రమాల్లో అలసత్వం వహించొద్దు

డీఎం హెచ్‌ఓ డాక్టర్ బి కళావతిభాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆరోగ్య కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించొద్దనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ అన్నారు. జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతిభాయ్ సోమవారం ఐడీఓసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎం హెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణ కార్య క్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12వారాల్లో జర గాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలన్నారు. వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బీపీ షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30ఏండ్ల పైబడిన వారందరినీ పరీక్షించాలని సూచించారు. కుష్టు నిర్మూలన కార్యక్రమంలో చేపడుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని, రెండు వారాలకుపైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలన్నారు. టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని, రానున్న వేసవి కాలంలో ఓఆర్ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసి, మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని కోరారు. ప్రోగ్రామ్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఎంహెచ్‌వో లు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

రూరల్ సీఐ సర్వయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి



పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎక్కడ కూడా సమస్యలు సృష్టించకూడదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటించాలన్నారు. వ్యక్తిగత దూషణలు, ప్రతిష్ఠకు ఇబ్బంది కలిగే విధంగా విమర్శలు చేయకూడదన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, రాజేందర్ పాల్గొన్నారు.



మొదటి రోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-బయ్యారం

పదో తరగతి పరీక్షలు మండలంలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని టెన్త్ విద్యార్థులు వందశాతం పరీక్షలు రాసినట్టు ఎంఈవో పూల్‌చంద్ తెలిపారు.

తొర్రూర్ రూరల్ : పదో తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం తొర్రూర్ డీఎస్పీ వి సురేష్ సందర్శించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్, రాంజీ నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో తొలిరోజు పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షల్లో 104 మంది విద్యార్థులకు గాను, 104మంది హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వీరయ్య తెలిపారు.

నెల్లికుదురు : పదో తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగిందని ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యాకన్న శిరీష శంకరయ్య, రాముతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

పెద్దవంగర : మండలంలో మొదటి రోజు టెన్త్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.మండలంలోని మొత్తం 164 మంది విద్యార్థులకు గాను వంద శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పరీక్షల ముఖ్య నిర్వహణాధికారి బీ. వెంకటేశ్వర్ రావు వెల్లడించారు.

మరిపెడ : పదో తరగతి పరీక్ష మొదటిరోజు ప్రశాంతంగా జరిగినట్లు మరిపెడ మండల ఇన్చార్జి ఎంపీడీవో భూక్య పుల్‌చంద్ తెలిపారు. మరిపెడ మండలంలో 834మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఒకే విద్యార్థి గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

గార్ల : మండల కేంద్రం లో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా బాలికల ఉన్నత పాఠశాలలో మొత్తం 157 మందికి గాను 157 మంది, ఆశ్రమ పాఠశాలలో 150 మందికి 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి బి.పూల్ చంద్ సోమవారం తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జీనత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.



చేతిపంపుకు మరమ్మతు చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు, తొరూర్, కేసముద్రం, వెల్లే క్రాస్ రోడ్ వద్ద ఉన్న చేతిపంపుకు మరమ్మతు చేసి దాహార్తి తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఎండా కాలం దృష్ట్యా ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని చేతి పంపును రిపేర్ చేయాలని కోరారు.



భూపతిపేట వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు

నవతెలంగాణ-గూడూరు

లోక్ సభ ఎన్నికలు-2024 కు సంబంధించి భూపతిపేట నేషనల్ హైవే 365 రోడ్డుపై కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధికారులు వాహనాలను తనిఖీ చేశారు.కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేత, సీఐ బాబురావు, ఎస్ఐ నగేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని చంద్రుగూడానికి చెందిన మాలోత్ మాన్సింగ్ (55) వ్యవసాయ బావి వద్ద విద్యుద్ఘాతానికి సోమవారం మృతి చెందాడు. మాన్సింగ్ రోజువారీగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మోటర్ స్టార్ట్ చేసే క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మినీ మేడారం హుండీ ఆదాయం రూ.7.81లక్షలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని మొగుళ్లపల్లి ములకలపల్లి గ్రామాల మధ్య గత నెల 21 నుండి 24 వరకు జరిగిన సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ఉండి ఆదాయం రూ.7.81,413 వచ్చినట్లు ఎండోమెంట్ అధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. పర్యాటకులు సమర్పించిన కానుకల హుండీలను సోమవారం మండలకేంద్రంలోని శివాలయంలో ఎస్సై అశోక్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా తహసీల్దార్ సునిత, దేవాదాయ ధర్మాదాయ ఏఈ నాగేశ్వరరావు, అనిల్ కుమార్, మహిపాల్, జాతర కమిటీ అధ్యక్షులు బుర్ర సదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మాల్సాని నరసింగరావు, ఉపాధ్యక్షులు చదువు అన్నారెడ్డి, కమిటీ సభ్యులు, అధికారుల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినట్లు ఎండోమెంట్ అధికారి తెలిపారు.

చెక్ పోస్టుల ఏర్పాటు.. ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ - ములుగు



పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఎన్నికల నియమావళిని అనుసరించి రానున్న ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేలా జిల్లా ఎస్పీ డా.శబరీష్ జిల్లాలో గల పలు రహదారుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా ఎస్పీ ఆదేశాలతో సోమవారం పలుచెక్ పోస్ట్ ల ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు పలు సూచనలు చేశారు.

నాడు.. నేడు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- మహబూబాద్ ఎంపీ అభ్యర్థి

పీ బలరాంనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట





నాడు.. నేడు కాంగ్రెస్‌తోనే అభివద్ధి జరిగిందని, మధ్యలో పదేండ్లు అంతా మిథ్యే నని మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సమావేశ మందిరంలో పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బలరాంనాయక్ పాల్గొని మాట్లాడారు. గతంలో తాను ఎంపీగా పనిచేసిన సమయంలో చేసిన అభివద్ధి రహదారులు మాత్రమే నేటికీ కనిపిస్తున్నాయని అన్నారు. మధ్యలో వచ్చిన ఎంపీలు చేసిన పనులు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు పథకాలను పూర్తిస్థాయిలో అర్హులైన వారందరికీ వర్తించేలా అమలు చేసి చూపిస్తామన్నారు. పోడుదారులందరికీ పట్టాలు రావడానికి స్థానిక మంత్రి సీతక్క సహాయంతో కషి చేస్తానని అన్నారు. ఇండియా కూటమి విజయం సాధించడం తథ్యమని అన్నారు. మూతపడిన కమలాపురం బిల్టు కర్మాగారాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని అన్నారు. కాళేశ్వరం ద్వారా కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. మహబూబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులకు రాష్ట్ర నాయకులకు స్థానిక నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. మరోమారు ఎంపీగా తనను గెలిపించాలని, మళ్లీ అభివద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని అన్నారు. ఈ ప్రాంతంలో గుండాల రోడ్డు మేడారం రహదారి నేషనల్ హైవే, ఆస్పత్రి గదుల పెంపు కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బలరాంనాయక్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హైవే రోడ్లు ...బ్రిడ్జి నిర్మాణాలు నా హయాంలోనే

ఏటూరునాగారం ఐటీడీఏ :

ఏటూర్‌నాగారం హైవే రోడ్డు నిర్మాణం గోదావరిపై వంతెన నిర్మాణాలు తన హయాంలోనే ప్రణాళికలు చేపట్టినవని కేంద్ర మాజీమంత్రి ప్రస్తుత మహబూబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం బలరాం నాయక్ విలేకరులతో సమావేశం అయ్యారు. ఒకప్పుడు ఏటూరునాగారం మారుమూల గ్రామంగా ఉండేదని ప్రస్తుతం వెలుగులు చిమ్ముతుందని తెలిపారు. అప్పుడు గుంట స్థలం పదివేలు, ఇరవై వేలు ఉండగా ఇప్పుడు 10 లక్షలు పైన పలుకుతుందన్నారు. దానికి కారణం హైవే రోడ్ల నిర్మాణం గోదావరి బ్రిడ్జి నిర్మాణమే కారణమన్నారు. నేను అప్పట్లో చేసిన అభివద్ధిని చూసి కేంద్రం నుండి సోనియాగాంధీ మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి తిరిగి అవకాశం ఇచ్చారన్నారు. ప్రస్తుత ఎంపీ ఎలక్షన్లలో ఏటూరు నాగారం ప్రజలు తిరిగి నన్ను గెలిపిస్తే గ్రామా అభివద్ధికి మరింత కషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం నిరుద్యోగులకు అవకాశం కల్పించడానికి చెప్పుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేపిస్తానన్నారు. వాజేడు మండంగ వాగును అభివద్ధి చేసి వాజేడు వెంకటపురం ప్రాంత ప్రజల రైతులకు సాగునీటి అందిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుసవడ్ల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్ ఖాన్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు అప్సర్ పాషా, మండల నాయకులు వావిలాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని కేటీకే ఓసీ-త్రీలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని నగరంపల్లి గ్రామ పంచాయతీ పరిధి కొండంపల్లిలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఎస్ఈసి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ఇంటి స్థలాలు కోల్పోతున్న 374 పీడీఎఫ్ లోని 344మంది భూ నిర్వాసిత రైతులు,గ్రామస్తుల పేర్లను సింగరేణి, రెవెన్యూ అధికారులు గ్రామ సభలో చదివి వినిపించారు. గ్రామానికి చెందిన మోతే కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో మదనపల్లి మాధవరావుపల్లి గ్రామానికి చెందిన భూములను సేకరించిన క్రమంలో సింగరేణి అందించిన ఎకరానికి 15 లక్షల రూపాయలు తమకు ఇవ్వడం సరికాదని అన్నారు. తమ విలువైన భూములను సింగరేణి యాజమాన్యం తీసుకుని తమకు కూడా అదే ప్యాకేజీ ఇస్తామనడం సబబు కాదని అన్నారు. తాము సాగు చేసేందుకు ఇతర ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసేందుకు రెట్టింపు ధరలు ఉన్నాయని, దానికి అనుగుణంగా ఎకరానికి రూ.30లక్షలు ప్యాకేజీ అందించాలని అన్నారు. లేదంటే తమ భూములకు బదులుగా అంతే మొత్తంలో సింగరేణి యాజమాన్యం ఇతర ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేసి తమకు అందించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి భూ నిర్వాసిత రైతులకు న్యాయబద్ధంగా ప్యాకేజీ అందించేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, భూసేకరణ నాయబ్ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి నాగమణి, గ్రామస్తులు మోతే కర్ణాకర్ రెడ్డి సుంకరి సుధాకర్ రెడ్డి, అయిలేని రామచంద్రారెడ్డి,కొండం బాల రాజేంద్రప్రసాద్ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, దాసరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

'దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి '

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మేనేజర్‌కు ఓసీ-త్రీ కార్మికుల వనితి

నవతెలంగాణ-గణపురం

ఓసీ-త్రీ మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కార్మికులు కోరారు. సోమవారం కేటీకే ఓసీ-త్రీ ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. క్యాడర్ స్కీమ్, ప్రమోషన్ పాలసీ, డిప్లమా, నాన్ డిప్లమా వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ప్రమోషన్ ఇచ్చి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ నాయకులు సుదర్శన్, కష్ణమూర్తి, సదయ్య నరేందర్, రాజబాబు, శ్రీనివాస్, బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కారోబార్‌ల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీఓకు కారోబార్ సంఘం వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తమ సమస్యలు ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కారోబార్ సంఘం నాయకులు కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ శ్యాం సుందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన సుందర్‌ను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడి సమస్యలు విన్నవించారు. ఇందుకు ఆయన స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్‌కుమార్, కారోబార్ సంఘం మండల అధ్యక్షుడు కనుకుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అజ్మత్ అలీ, ప్రధాన కార్యదర్శి నారా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు జాలిగపు శ్రీకాంత్, విజయగిరి బాపు, అజ్మీర తిరుపతి పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



మంచినీటి వధాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్, గ్రిడ్, మిషన్ భగీరథ అధికారులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాపై మున్సిపల్, గ్రిడ్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మంచి నీళ్ళు అందడం లేదంటే అందుకు కారణాలు సమగ్రమైన అవగాహన ఉండాలని అన్నారు. నీటి సరఫరాలో సమయపాలన పాటించాలని చెప్పారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని తెలిపారు. వ్యర్థాలు సేకరణ, మంచినీటి నీటి సరఫరాలపై నివేదికలు అందచేయాలని, రానున్న వారం రోజుల్లో సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సరఫరాపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీని ఆరు జోన్లుగా విభజించి మంచినీటి సరఫరా చేస్తున్నామని, జోన్ల వారీగా నీటి సరఫరాపై సమగ్రమైన నివేదికలు అందజేయాలని అన్నారు. మున్సిపాలిటీ ద్వారా సరఫరా అవుతున్న కుళాయిలకు మోటర్లు వినియోగించే వ్యక్తులపై పోలీసు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో ప్రయివేట్ బోర్వెల్స్ ఎన్ని ఉన్నాయో జాబితా అందజేయాలని అన్నారు. కొన్ని గహాలకు ఎక్కువ నీరు, కొన్ని గహాలకు తక్కువ నీళ్ల రావడం వల్ల సమస్య వస్తుందని పరిష్కరించాలన్నారు. మంచినీటి సరఫరాలో లైన్ ఆపరేటర్లు అలసత్వం వహిస్తున్నారని, సమస్య వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ మూడు నెలలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు కూడా మంజూరు చేయొద్దని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు వద్ద ఆపరేటర్లు, ఏఈ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రజారోగ్యశాఖ ఈఈ రాజ్‌కుమార్, గ్రిడ్ ఈఈ మాణిక్యరావు, డీఈ పరమేశ్వరి, లైన్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫెయిర్ అండ్ ఫ్రీ పార్లమెంట్ ఎలక్షన్ నిర్వహించాలి

- ములుగు నియోజకవర్గంలో 36 సెక్టార్ల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



పార్లమెంట్ ఎలక్షన్ ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్‌గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రాతో కలిసి ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ములుగు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని, ప్రతి సెక్టార్‌కు ఒక సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని అన్నారు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన, కౌంటింగ్ ఉంటుందని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రచారంలో భాగంగా కుల, మత ,వర్ణ, వర్గం, ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, తదితరవాటికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ సర్వేలెన్స్ బందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు స్వయంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో రైల్వే స్టేషన్ బస్టాండ్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాలలో 48 గంటల వ్యవధిలోను అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగించాలని అన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లలో దివ్యాంగుల ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. సమస్యలు ఉంటేఉన్నత అధి కారుల దృష్టికి తీసుకురావాలని సెక్టర్, నోడల్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేం దర్ జి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల పట్ల డీఈఓ వైఖరి ఆక్షేపనీయం

- యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ

సభ్యులు చాపబాబు

నవతెలంగాణ-ములుగు



క్వాలిటీ కో ఆర్డినేటర్ గా మల్లారెడ్డి అక్రమ నియామకాన్ని ప్రశ్నించిన ఉపాధ్యాయ సంఘాల పట్ల జిల్లా విద్యాశాఖాధికారి వైఖరి ఆక్షేపనీయమని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యుఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు చాపబాబు అన్నారు. సోమవారం ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు సమావేశమయ్యారు. క్వాలిటీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి అక్రమ నియామకాన్ని రద్దుచేయాలని తీర్మానించారు. చాపబాబు హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఏక పక్ష నిర్ణయాలు,ఉపాధ్యాయుల పట్ల, ప్రశ్నించే సంఘాల ప్రదర్శింపచే చులకన ధోరణిని తీవ్రంగా ఖండించారు. మల్లారెడ్డి అక్రమ నియామకాన్ని రద్దుచేయకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖకు, జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గన్ రెడ్డి ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి రఘుశర్మ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాగులమ్మ మినీ జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని శ్రీ నాగులమ్మ మినీ జాతర పోస్టర్‌ను సోమవారం ఆలయ ధర్మకర్త, బాడిష రామకష్ణ ఆవిష్కరించారు. మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో బాడిష నాగ రమేష్ అధ్యక్షతన ఆలయ పూజారులు, వడ్డేలతో మినీ జాతరపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకష్ణ నాగులమ్మ మినీ జాతర తేదీలను ప్రకటించి జాతర పోస్టర్ ఆవిష్కరించడంతో పాటు జాతర కరపత్రాలను కూడా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి సుంకు పండగ జాతర మార్చి 26 వ తేది నుండి మార్చి 29 వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 26 (మంగళవారం) మండె మెలుగుట కార్యక్రమంతో జాతర ప్రారంభమవుతుందని అన్నారు. 27న అమ్మవారికి ప్రత్యేక పూజలు,28(గురువారం)న "సుంకు పండగ" నిర్వహించి చివరి రోజైన శుక్రవారం అమ్మ వారి ఉత్సవ విగ్రహాన్ని జాతర మాడ వీధుల్లో ఊరేగించనున్నట్లు వెల్లడించారు. పూర్తిగా గిరిజన సంస్కృతీసాంప్రదాయ పద్దతుల్లో జరిగే ఈ జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, నవీన్, ముగబోయిన శివ, సోడి శ్రీను,వడ్డెలు మడకం లక్ష్మయ్య, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, ఈసం సమ్మక్క, చౌలం భవాని, మడకం సుప్రజ, కుర్సం వీరమ్మ, పోలిశెట్టి పావని, సత్యరూప, కారం రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

'10' పరీక్షల కేంద్రను అదనపు కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ అన్నారు. సోమవారం ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ప్రహరీ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అదనపుకలెక్టర్ అన్నారు.

పరీక్ష కేంద్రాలను డీఎస్పీ పరిశీలన

రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాలతో ములుగు పట్టణం, మల్లంపల్లి, జాకారం, వెంకటాపూర్, బండారుపల్లిలోని పరీక్ష కేంద్రాలను ములుగు డీఎస్పీ రవీందర్ పరిశీలించారు. అధికారులకు సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత పరీక్షల పర్యవేక్షణ అధికారికి, పోలిస్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల అన్ని జిరాక్స్ సెంటర్లను ముసివేసినట్టు చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవని, దీన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

మొదటి రోజు '10' పరీక్షలు ప్రశాంతం

మహాదేవపూర్ : మార్చి 18 నుండి ఏప్రిల్-2 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని రెండు సెంటర్లకు మహాదేవపూర్ ఎస్సైకె.ప్రసాద్ పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, నలుగురు మించి గుంపులు గుంపులుగా తిరగొద్దని సూచించారు. ఉదయం 08.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు షాపులు బంద్ చేయాలని సూచించారు.ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

అలాగే మహాదేవపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం మొదటి రోజు పదవ తరగతి పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్టు హెచ్ఎం అశోక్ తెలిపారు. రెండు కేంద్రాలు ఉండగా బాలికల కేంద్రంలో 200 మందికి 199 మందిహాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్టు చెప్పారు. బాలురు కేంద్రంలో 197మందికి 196మంది హాజరై ఒకరు గైర్హాజర్ అయినట్టు తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉద్యోగులకు అవగాహన



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో సోమవారం ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహంచారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా భూపాలపల్లి ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో బిల్లుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏరియా ఫైనాన్స్ మేనేజర్ సిజె సురేఖ వివరించారు. పనులకు సంబంధించిన బిల్లులను, కేటికే ఓసి -2, 3 పిఓబి బిల్లులను, హైర్ వాహనాల బిల్లులు, కోల్డ్ ట్రాన్స్‌పోర్ట్ బిల్లులు, ఏరియా గనులు , డిపార్ట్మెంట్లకు సంబంధించిన వివిధ రకాల బిల్లులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ డీజీఎం(సివిల్), వాసం బిక్షమయ్య పీఓ కే టికెట్ ఓసి -3, అజ్మీర తుకారాం డీజీఎంసీ(పర్సనల్), డీవై పీఎంలు శ్యాం ప్రసాద్, క్రాంతి కుమార్, గణేష్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, ఆయా గనుల సర్వే అధికారులు, పిట్ ఇంజనీర్లు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ప్రక్షాళన కార్యక్రమం షురూ...

నవతెలంగాణ-మంగపేట

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విది విధానాలతో కూడిన కోడ్ ప్రకటించిన విషయం విధితమే. కాగా ఎన్నికల కోడ్ అమలులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రచార ప్రక్షాళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు పలు పార్టీల గుర్తులు, నాయకుల ఫోటోలు, గోడలపై గల ప్రచార రాతలను సున్నం వేసి తొలగించారు.

ఎంపీపీపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎంపీఓపై దాడి చేసిన ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని అధికారులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎంపీఓపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని ఎంపీడీవో జవహర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ సాజిదా బేగం, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ డైరీని డీఎఫ్ఓ రాహుల్ కిషన్‌జాదవ్, ఎఫ్‌డీఓ ఎస్ జోగేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు యూనిట్ అధ్యక్షులు చిర్ర శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దీప్ లాల్, సెక్రెటరీ శ్యామ్ సుందర్, సెక్రటరీ కోటేశ్వర్, జాయింట్ సెక్రెటరీ కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలాకలకు ముసుగులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల ఎన్నికల నగారా మోగిన విషయం తెలిసిందే. దీంతో మండలంలోని గ్రామాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలలు కనిపించకుండా తెల్లని వస్త్రాలు తొడిగారు. శిలఫలకాలు కనిపించకుండా వైట్ పేపర్ అంటించారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అధికారుల ఆదేశాలతో తెల్లని వస్త్రాలు, వైట్ పేపర్లు తొలగించనున్నారు. ఎన్నికల ప్రవార్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ కోరారు.

తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత

24 గంటల్లోనే చేధించిన పోలీసులు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహబూబాద్ జిల్లా నర్సింహుల పేటకు చెందిన వృద్ధుడు కార్ల వెంకన్న (72) మతిస్థిమితం లేక కాళేశ్వరంలో తప్పిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్‌ను ఆశ్రయించారు. వివరాలు సేకరించి 24 గంటల్లోనే తప్పిపోయిన వృద్ధుడిని పోలీసులు పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భూపాలపల్లిలో... కుక్కల స్వైరవిహారం...

భయాందోళనలో వాహనదారులు, ప్రజలు
నియంత్రించడంలో అధికారులు విఫలం !





నవతెలంగాణ- భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణ కేంద్రంలో కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మున్సిపాలిటీ పరిధి 30 వార్డులలోనే కాకుండా నిత్యం వాహనాలు ప్రజలు ప్రయాణికులు తిరిగే అంబేద్కర్ సెంటర్ వద్ద కుక్కల బెడద తీవ్రంగా ఉంది. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో అంబేద్కర్ సెంటర్ సిగ్నల్ పాయింట్ వద్ద బస్సులు, లారీలు, కార్ల తోపాటు ద్విచక్ర వాహనాను కుక్కలు వెంబడిస్తుండడంతో ఆందోళనకు గురవుతున్నారు. పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ గేట్ ఎదురుగా కూడా కుక్కల స్వైరవిహారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు 2వేల కుక్కలు ఉన్నట్లు అధికారుల అంచనా. ప్రధానంగా పట్టణం లోని శాంతినగర్, హనుమాన్‌నగర్, కారల్ మార్క్స్ కాలనీ, జవహర్ నగర్ కాలనీలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్కల దాడిలో పలువురు గాయా లపాలైన సంఘలనలూ ఉన్నాయి. కుక్కల నియంత్రణలో అధికారులు విఫలమ య్యారనే ఆరోపణలొస్తున్నాయి. పట్టణంలోని ప్రధాన కూడలిలో కబేలాలు, మటన్ షాపులు, చికెన్ షాపుల, నిర్వా హకులు వ్యర్థ పదార్థాలను రోడ్ల వెంట పడేస్తున్నారు. దీంతో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రమవు తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెటర్నరీ, మున్సిపల్ అధికారులు కుక్కలను పట్టుకునే కార్య క్రమం చేపట్టక పోవడంతో మహిళలు, చిన్నారులు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది.

ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం : టి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్



కుక్కల నివారణకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తాం. ప్రస్తుతం ఈనెల 31 వరకు ఆస్తి పన్నుపై ఆఫర్ ఉండడంతో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మున్సిపల్ అధికారులతో పాటు పూర్తిస్థాయి సిబ్బంది 100శాతం ఇంటి పన్ను వసూలుకు విధుల్లో ఉన్నారు. ఇది పూర్తి కాగానే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, పై అధికారుల సలహాలు, సూచనలు, ఆదేశాలతో కుక్కలతో పాటు కోతుల నివారణకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేస్తాం. రానున్న రోజుల్లో పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటాం.

సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలి

ఎస్సై ప్రసాద్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్



నవతెలంగాణ-మహాదేవపూర్

మానవసేవయే మాధవసేవ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పిలుపునిచ్చిన వక్తలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎస్సై కె ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సమాజసేవతో పాటు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...పర్యావరణహిత సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థులు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి శ్రీనివాస్, డాక్టర్ పి రాజు, వేముల రమేష్ డాక్టర్ టి రజిత, జి రమేష్, సీహెచ్ రాజేందర్, ఎం మహేష్, అస్రా మాధురి, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాలరావు, వెంకటయ్య భాగ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ కృష్ణయ్య'ను కలిసిన బీసీ సంఘం



నవతెలంగాణ-మహాదేవపూర్

హైదరాబాద్‌లో బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ బీసీ సంఘం ఇన్‌చార్జి స్వామియాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బీసీ కుల సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. కాటారం డివిజన్‌లో బీసీల సమస్యలపై వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరిస్తానని హామీ నిచ్చినట్టు తెలిపారు. బీసీ కులగణ న చేసి స్థానిక సంస్థలలో 42 శాతం ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్. ఎంపిటిసి. జడ్పిటిసి, వార్డ్ మెంబర్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని నిలబెట్టిగెలిచే విధంగా ప్రవళిక చేయాలన్నారు. ప్రతి కార్పొరేషన్‌కు ప్రతి సంవత్సరం వేయి కోట్లు కేటాయించాలని అన్నారు. బీసీల అభివృద్ధికి ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయ గిరిసమ్మయ్య నాయి.. కాటారం డివిజన్ ఇన్‌చార్జి ఆత్మకూరు స్వామి యాదవ్, డివిజన్ బీసీ సంఘం సీనియర్ నాయకులు, యాదడ్ల రామన్న, గడ్డం చంద్రయ్య, కొమురయ్య, చిన్నమల్లు, బాపు, రాజయ్య, ఆత్మకూరి కుమార్, రాజ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రంను సీఐ తనిఖీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం పస్రా సీఐ శంకర్ ఎస్ సాయి కమలాకర్‌తో కలిసి తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని కూడా పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారుల ద్వారా పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో సీఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీయింగ్ పాల్పడకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కి పాల్పడినా విద్యార్థులకు కాపీయింగ్‌కీ ఎవరైనా సహకరించినా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు పోలీస్ శాఖ తీసుకుందన్నారు.

తొలి రోజు పది పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ- తాడ్వాయి

పదవ తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం నుండి మండలంలో ఇంద్రనగర్ జెడ్పీహెచ్ఎస్, మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల కోసం వైద్య సిబ్బంది శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇందిరా నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఒక విద్యార్థి ఆబ్సెంట్ అయ్యాడు. ఇందిరానగర్ జెడ్‌పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సీఐ శంకర్ పరిశీలించారు. స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తో కలిసి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల పరీక్షల పర్యవేక్షణ అధికారులకు, పోలీస్ అధికారులకు సూచించారు.



కాంగ్రెస్ అంటేనే బడుగుల పార్టీ

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్?

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, బడుగు బలహీన వర్గాల అబివృద్ధి కోసం కృషి చేస్తుందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామని మాజీ కేంద్ర మంత్రి, మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ స్పష్టం చేశారు. మాజీ ఎంపీ మాలోతు కవిత తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న అనంతరం సోమవారం ములుగులో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు దేశంకోసం అమరులయ్యారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని వెల్లడించారు. కళ్యాణలక్ష్మీ పథకాన్ని కొనసాగిస్తున్నామని, రైతు రుణమాఫీని తప్పక అమలు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీలు నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. మాజీ ఎంపీ కవిత తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్? లో ఫైరింగ్ చేయించింది ఎవరని ప్రశ్నించారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, లక్షల కోట్ల అప్పులు మిగిల్చారన్నారు. రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంతోపాటు వంట గ్యాస్ , పెట్రోల్ ధరలు తగ్గిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు నూనేటి శ్యాం, నల్లెల్ల భరత్? కుమార్?, ఇమ్మడి రాజు యాదవ్?, పొడాల ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

10 లీటర్ల గుడుంబా పట్టివేత

ఒకరిపై కేసు నమోదు...

నవతెలంగాణ-చిట్యాల

నిషేధిత గుడుంబాను తరలిస్తున్న మహిళను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శఖహన్ తెలిపారు. సోమవారం మండలంలోని పాసిగడ్డ తండ గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన లావుడ్య బుచ్చమ్మ వద్ద ప్లాస్టిక్ క్యాన్ లో 10 లీటర్ల గుడుంబా లభించింది. పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకొని మహిళ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా తయారుచేసినా, విక్రయించిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పీఎంఈ, ఐఎంఈ పై అవగాహనా తరగతులు

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో సోమవారం గనులలో గ్రూప్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (జీవిటిసి), ప్రైమరీ మెడికల్ ఎగ్జామినేషన్ (పీఎంఈ), ఇనిషియల్ మెడికల్ ఎగ్జామినేషన్ (ఐఎంఈ) నమోదు కార్యక్రమం పై అవగాహన తరగతులు నిర్వహించారు. డీజీఎం యం(ఐటీ)లు హరి శంకర్‌రావు, నాగ దీప, బి రిష్మ హాజరై అవగాహన కల్పించారు. ఉద్యోగులు, ఉద్యోగుల డిపెండెంట్‌ల వివరాలు, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను నమోదు చేయు విధానం, వీటీసీ ట్రైనింగ్ , పీఎంఈ, ఐఎంఈలకు సంబంధించిన డాక్యుమెంట్లను ఆన్లైన్లో పొందుపరిచే విధానం పై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో పీఎంఈకి సంబంధించిన ఫామ్-ఓ (మెడికల్ రికార్డ్) ఆన్లైన్లో పంపే వెసులుబాటుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జి ఎల్ ప్రసాద్ డీజీఎం(సేఫ్టీ), అజ్మీర తుకారం డీజీఎం(పర్సనల్), బ్రహ్మయ్య డివైపిఎంఓ(పీఎంఈ), రామన్ వి పాఠక్ ఎస్ఎంఓ(జీవి టిసి), డివైపిములు శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, గుండు రాజు, ఏరియాలోని ఆయా గనుల రక్షణ అధికారులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



అస్తవ్యస్తం.... ఆగమాగం

మరుగు దొడ్లను తలపిస్తున్న సెగ్రీ గేషన్ షెడ్లు

నవతెలంగాణ-మంగపేట





గ్రామాల్లో పారిశుధ్య నిర్వహనే పరమావధిగా గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టి నిర్మించి ఇచ్చిన సెగ్రి గేషన్ షెడ్లు పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా దర్శనమిస్తున్నాయి. నిర్వహణ లోపంతో ఆ షెడ్లు అస్తవ్యస్తమై ఆగమాగం అవుతున్నాయి. ప్రజల నుండి తడి చెత్త పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని లక్షలు పెట్టి కొన్ని లక్ష్యాలతో నిర్మించిన సెగ్రీ గేషన్ షెడ్లు ఆలన పాలన చూసే వారు లేక అవసాన దశలోకి వెళుతున్నాయి. మండలంలోని చెరుపల్లి గ్రామంలో వైకుంఠ దామం వద్ద నిర్మించిన ఈ షెడ్డు మరుగు దొడ్డిని తలపిస్తుంది. బిక్షంపేట, చెరుపల్లి గ్రామాల మధ్య ఉన్న ఈ షెడ్డు ను కనీస జ్ఞానం లేని కొదరు ప్రజలు బహిర్భూమికి ఉపయోగిస్తున్నారు. చెరుపల్లి వైకుంఠ దామం లోని సెగ్రి గేషన్ షెడ్డులోనే కాకుండా కర్మకాండలు జరుపుకునే వారు స్నానాలు చేసి బట్టలు మార్చుకునే గదుల్లో సైతం బహిర్భూమికి వెళుతున్నారు. పేపర్లు అట్టలు, ప్లాస్టిక్ వస్తువులు, ఇనుప వస్తువులు, పనికిరాని బట్టలు ఇలా వేటికవే వేరు వేరుగా సేకరించి నిలువ చేసే ఏర్పాట్లతో నిర్మించిన షెడ్లు అపరిశుభ్రంగా దర్శనమిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నాయి. కనీస అవగాహన లేకుండా ప్రజలు అజ్ఞానంతో బహిర్భూమిగా ఉపయోగించడం బాధాకరం. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యం మేరకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కొనసాగుతున్న 'పోషణ పక్వాడ్ వారోత్సవాలు'

పౌష్టికాహారంతో రక్తహీనత తగ్గుతుంది

సిడిపిఓ స్వాతి

నవతెలంగాణ - ములుగు









గ్రామీణ ప్రాంతాలలోని గర్భిణీలు, పిల్లలు పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత తగ్గుతుందని సిడిపిఓ స్వాతి అన్నారు. సోమవారం ములుగు మండలంలోని అబ్బా పూర్ పరిధి శ్రీరాములపల్లి గ్రామంలో ములుగు సీడీపిఓ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు పోషణ పక్ష కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు చేతుల శుభ్రత గురించి ర్యాలీతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడిపిఓ స్వాతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో వచ్చే పౌష్టికాహారంతో కూడిన చిరుధాన్యాలు, గుడ్లు, ఆకు కూరలు వలన కలిగే లాభాలను స్వాతి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్నారు. మహిళలు,పిల్లలు ఎలాంటి సమస్య ఉన్న 181, 1098 ఫోన్ చేసి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి, సిసిఐ రాణి, ఐసిడిఎస్ సంధ్య, డిహెచ్ఈ శిరీష, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

తాడ్వాయి : ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బీరెల్లి గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమము నిర్వ హించారు. అంగన్వాడీ టీచర్లు చిరుధాన్యాల ఆవ శ్యకత గురించి వివరిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని, చిరు ధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆడ మగ వివక్షత లేకుండా ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండేలా చదివించాలని, రక్షించాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలు 3 సంవత్సరాల నుంచి, 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. చిన్నారులకు, ప్రీస్కూల్ బుక్స్, ప్రొఫైల్స్, అభివృద్ధి చార్ట్, పిల్లల పర్యవేక్షణ కార్డు ఉచితంగా అందజేస్తారని అన్నారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టిస్తే పోషకాలు అందుతాయన్నారు. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. ఆరు నెలలు దాటిన వెంటనే తల్లి పాలతో పాటు అంగన్వాడిలో అందించే బాలామతం గుడ్లు పెట్టాలని, నీతో చిన్నారులకు పోషకాలు అంది శారీరకంగా ఎదుగుదల చదువుల్లో రాణించడానికి దోహదపడుతుందన్నారు. పోషణ పక్వాడ్ లో భాగంగా ప్రభుత్వం అంగన్వాడిలో అందిస్తున్న పోషకాహారాలను వినియోగించుకోవాలని సూచించారు. బీరెల్లి-1 అంగన్వాడి టీచర్ ఎం విజయ మాల, కామారం(బి)అంగన్వాడీ టీచర్ నాగమణి, ఆశన్నగూడ ఎల్లాపూర్ అంగన్వాడి టీచర్ జబ్బ సాంబలక్ష్మి, బీరెల్లి-2 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ ఎం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : బాలింతలు, గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పోలం లక్ష్మీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఐదవ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. పోషణ పక్వాడలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి ల ప్రాముఖ్యత, వారు అందిస్తున్న సేవల గురించి ,ప్రతి నెలా పిల్లల బరువులు, ఎత్తులు చూస్తూ వారు లోప పోషణ బారిన పడకుండా ఎలాంటి పోషకాహారం తీసుకో వాలి, రక్త హీనత రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సరోజ, ఇందిరా, దేవకమ్మ శ్రావణి, సుశీల, ఆయా సరోజన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

మహదేవపూర్ : మహదేవపూర్ ఐసిడిఎస్ పరిధి రాపల్లి కోట, కాళేశ్వరం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సీడీపీఓ రాధిక రెడ్డి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అన్నారు. సూపర్వైజర్లు రమాదేవి, నాగరాణి, అంగన్‌వాడీ టీచర్ పి శ్రీదేవి రాణి తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని పలు అంగన్వాడీ సెంటర్లలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు ప్రతిజ్ఞలు నిర్వహించారు. పస్రా వడ్డెర గూడెం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ తాడ్వాయి సెక్టర్ సిడిపిఓ మల్లేశ్వరి హాజరై గర్భిణీల ఆరోగ్యం పట్ల వివరించారు. చిరుధాన్యాల లో ఏ విటమిన్ ఉండడం వల్ల తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఎస్ భాగ్యమ్మ, టి పద్మారాణి, కే పద్మావతి, పి సరిత, ఆయా కల్పన, ఆశా రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలాగే అభ్యుదయకాలనీ ఏఎస్ఎం కే సుజాత గర్భిణులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆశా మాధవి, ఏ డబ్బాటి సరిత, తదితరులు పాల్గొన్నారు.

అలాగే దుంపెల్లి గూడెం 1లో ఏఎన్ఎం హెచ్ దీప ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించారు. పోషకాహార పదార్థాలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. దీపిక శిరీష రాజేశ్వరి పూర్ణ శారద ప్రమీల సింధు పాల్గొన్నారు.

